# వసంత లేఖ

## చొప్పదండి సుధాకర్

ప్రియమైన వసంతా!

తప్పుగా రాశానేమో? నా ప్రియమైన వసంతా అనాలా? లేక అట్లాగే రాయొచ్చా! కొంచెం కన్‌ఫ్యూజింగ్‌గానే ఉంది. ఎందుకంటే నువ్వు నా ఒక్కదానికే ప్రియమైనదానివే అంటే అది నీ మంచితనాన్ని అవమానించినట్టే అవుతుంది. అసలు నువ్వు ప్రియం కానిదెవరికనీ? నిజానికి నీ పేరు ప్రియ అయి ఉంటే బాగుండేదేమో? అయినా నీ పేరు మార్చెయ్యడానికి నేను నీ తల్లినీ, తండ్రినీ కాదు కదా! సర్లే, అదంతా ఎందుకు గానీ ఓ తీర్మానానికొద్దాం. నువ్వు ప్రియమైన వసంతవే, అందరికీనూ, అసలు వసంతం ప్రియం కానిదెవరికీ?

అమ్మో! గాడి తప్పుతున్నాను. ఇక విశేషణాలూ, ఉపోద్ఘాతాలు కట్టిపెట్టి అసలు విషయాని కొచ్చేస్తాను. తొలుతగా నీ ఉత్తరానికి ప్రత్యుత్తరం ఆలస్యంగా రాస్తున్నందుకు క్షమించమని రాద్దామనుకున్నాను. అయితే నీకలాంటివేవీ నచ్చవు కదా! వీలైనంత మట్టుకు మనిషి హిపోక్రసీ లేకుండా బతికి చూపించాలన్నది నీ సిద్ధాంతం కదా! అందుకే నీతో ఏది మాట్లాడాలన్నా, నీకేది రాయాలన్నా నాక్కొంచెం జంకు. నిజం, ఇందులో మాత్రం లేశమైనా అతిశయోక్తి లేదు.

మామూలుగా అయితే ఒక వదినగారు తన ఆడపడుచుకు రాసే లేఖ ఇంత డ్రైగా ఉండటం బహుశా అరుదేమో?

ప్రియాతి ప్రియమైన ఇంటాడపడుచు వసంతకు ప్రణామములతో!


మొహం ఎర్రబారుతోందా? ఉన్న రంగు చాలమ్మా! మరీ కందితే మగాళ్ళు ఆ తేజోరాశిని చూడలేక తల్లడిల్లి కొండొకచో దుర్బలురు చచ్చి ఊరుకున్నా ఆశ్చర్యపోనక్కర లేదు.

అసలు నీ అందం ఉంది చూశావ్! అది నాకే అసూయ కలుగజేస్తూ ఉంటుంది. నీకు అనేకసార్లు చెప్పాను, కాలేజీలో చదివే రోజుల్లో మా కాలేజీ బ్యూటీ నేనేనని! పురాణాల్లో రంభ మహా సౌందర్యవతి అంటూ మా తెలుగు మాస్టారు చెబుతుండేవారు. ఆమె అందం ఆడాళ్ళకే అసూయ కలిగించేదని. ఆయనగారు గనక నిన్ను చూసి ఉంటే రంభకి ఉదాహరణగా నిన్నే చూపేవాడేమో?

ఏమిటోనమ్మా! ఎంతగా రాయకూడదను కున్నా అతిశయోక్తుల్లాంటి అచ్చమైన నిజాలే వరదలా తన్నుకొస్తున్నాయ్. నువ్వు కోపగించు కుని సంపంగి లాంటి ముక్కు తురాయిలా చేసుకున్నా సరే! అయినా నీ కోపం ఎప్పుడైనా అర నిమిషం మించి ఉంటుందా అనీ! అదీ నా పై... నా క్షణాల్లో ఆవిరైపోదూ! అది నా అదృష్టం కూడా సుమా!

పోతే అసలు విషయానికొస్తాను. మొన్నటిసారి నువ్వొచ్చినప్పుడు నీతో (ఏకాంతంగా) గడిపిన ఓ రెండు గంటలు గొప్ప మధురానుభూతిని కలుగ చేశాయ్. ఇంకా సూటిగా ఈగో వదిలి చెప్పాలంటే నా జీవితాన్నే సమూలంగా మార్చివేశాయ్. నువ్వు చెప్పిన సూత్రాలన్నీ ఒక్కోటి ఆచరిస్తూ వస్తుంటే నా చుట్టూ ఉన్న ప్రపంచమంతా శరవేగంగా ఏదో శక్తి పూనినట్టు నమ్మశక్యంగాని రీతిలో సమూలంగా మరిచిపోతున్నట్టు ఓహ్... చాలా ఆహ్లాదంగా కనిపిస్తోంది.

మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మన ప్రవర్తనతోనే కావాల్సినంత ఆనందంగా లేకపోతే దుర్భరంగా తయారు చేసుకోవచ్చు. ఒక గంట ఎంతో ఆనందంగా గడిపినా ఎంతో విషాదంగా గడిపినా దానికి కారణం మనమే తప్ప మరొకరు



కారు ఏ సినా అంటూ గీతోపదేశం చేశావే, అది మాటికి మాటొక్కసారి నిజం సుమా!

ముఖ్యంగా 'పలుకనేర్చుట బహు తపః ఫలముగాదే' అనే ధూర్జటి కొటేషన్‌తో నువ్వు ఉదహరించిన విధానం నాకు ఎంతో నచ్చింది. ఎందుకంటే మాటలో మార్పు నా జీవితాన్నే మార్చివేసింది.

ఇందుకు ఉదాహరణగా ఒకటి రెండు సంఘటనలు చెబుతాను. నేను ఇన్ని రోజులూ మా అత్తమ్మతో (అదే మీ అమ్మగారు) ఏ విషయం అడిగినా వెటకారంగా బదులిచ్చేదాన్ని. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే 'వంటయిందామ్మా' అంటూ ఆమెగారు అడగ్గానే 'ఎక్కడవుద్దనీ? నేనేమైనా ఉత్తిగా కూర్చుని ఆటలాడుకుంటు న్నానా?' అంటూ పుల్లవిరుపుగా బదులిచ్చేదాన్ని. దానికి ఆమె మామూలుగా ఉంటే పన్నుబిచ్చు కోవడమో లేదా "తిరుబడిగా ఉంటే వంటయిందా అన్నాను. ఆ మాత్రానికే నెత్తిన పడిపోతావే, ఆడితే ఆడుకో ఆటలు! ఎవడిక్కావాలి నీ సోదీ!" అంటూ ఎదురు దాడికి దిగేది. ఇక అంతే...! తగవులాట రావణకాష్ఠంలా అంటుకునేది. అది పావుగంటో, గంటో అట్లా అట్లా సాగి సాగి మా మధ్య వాతావరణాన్ని తద్వారా మా మెదళ్ళని అంటించి రోజంతా మనశ్శాంతి లేకుండా చేసేది. తెల్లవారు రోజు మరో దిక్కుమాలిన తగువు కాచుకుని ఉండనే ఉంటుందామె!

ఇదే వరస మీ అన్నయ్య గారితో సాగేది. ఆయన ఆఫీసు నుండి రాగానే 'కాఫీ పెట్టావా?' అంటే చాలు 'మీరెప్పుడొస్తారో తెలియదాయె. ఎట్లా పెట్టి ఉంచమంటారు? వచ్చే ముందు ఫోన్ చేసి రాకపోయారా? వీధిలోకే ఎదురేగి తెచ్చేదాన్ని' అంటూ సమాధానమిచ్చేదాన్ని. వాస్తవానికి ఇది సమాధానమా? యుద్ధానికి బీజం వేయడంగానీ, ఇహ పోరు మొదలు. అప్పటికే అత్తగారితో పోట్లాడి పోట్లాడి అలసిపోయిన నేనూ, బయట పనిచేసి చేసి తిక్కగా ఉన్న తానూ శక్తివంచన లేకుండా వాదులాడుకుని, నిజం చెప్పొద్దూ, రాత్రివేళ కూడా ఒకర్నొకరు అంటుకోకుండా పడుకునే వాళ్ళం.

### సరిపోదు

ఇటీవల మనీషా కొయిరాల ఇందిరా గాంధీగా ఓ చిత్రంలో నటించనుందన్న వార్తలు వచ్చాయి. ఆ చిత్రానికి 'మార్కెట్' చిత్రంలో వేశ్యగా నటించిన మనీషా కొయిరాల ఇందిరా గాంధీ లాంటి ప్రధానమంత్రి వేషానికి పనికి రాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. దానితో ఈ సినిమాకు కొత్త హీరోయిన్‌ను పెట్టుకోవాలా లేక మనీషా కొయిరాల నటిస్తుందా అన్న విషయం వివాదాస్పదమయింది.

ఇదే తంతుగా పెళ్ళయి పుష్కరం దాటుతున్నా మేం కలివిడిగా ఉన్నది. పది మీద పై రెండేళ్ళు కూడా కాచంటే అబద్ధమేమీ కాదు. సిగ్గు విడిచి చెప్పుకుంటే నవ్వులాపుగానీ, నా కడుపున ఓ నలుసు కూడా కాయకపోవడానికి అదే కారణమేమో? ఆలోచించూ!

నువ్వు వెళ్ళిపోయే ముందు కావాలనే చెప్పానో లేక ఆక్సిడెంటల్‌గా చెప్పానోగానీ, నీ మాటలు ఇంకా నా చెవిలో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. వొదినా! మన పొక్కరికీ ఎంతో కొంత పర్సనల్ ఈగో ఉంటుంది. వాళ్ళకి చేరువ కావాలంటే లేదా వాళ్ళతో మన పనులు చక్కబెట్టుకోవాలంటే (మనకు అవసరమున్న వారితోనే సుమా! ఆ ఈగోను సంతృప్తి పరిచేలా మాట్లాడడానికి మించిన ఉపాయం లేదు. పర్సనల్ ఈగోను జోకొట్టేలా మాట్లాడగలిగితే చాలు! ఎంతటివాడైనా సరే ఇట్టే పిల్లిలా మారిపోతాడు. ఇదంతా నీకు ఎందుకు చెబుతున్నానంటే, నేను ఉద్యోగంలో చేరేముందు మా బాస్ పరమ కర్కోటకుడని, తన మాటే నెగ్గించుకు తీరతాడని మా తోటి స్టాఫంతా నాకు చెప్పి హడలగొట్టేరు. ఆ రోజే నేను ఒక నిర్ణయాని కొచ్చేను. నేను చేసేది సేల్స్ ఎగ్జిక్యూటివ్ జాబ్. ఇటు బాసయినా, అటు కస్టమరైనా వాళ్ళకు నచ్చేలా మాట్లాడి మన పనులు చక్కబెట్టుకోవాలి అంతే.. ఇందులో ఎక్కువా తక్కువా అంటూ ఏముంది? అది నా ఉద్యోగధర్మం కదా!

ఇక ఆ రోజు నుండి మా బాస్‌తో నాకు ఎటువంటి తలనొప్పులే ఎదురుకాలేదంటే నమ్మ. నాకు అంతగా నచ్చని విషయాలేమైనా ఉంటే మృదువుగా నచ్చలేదని చెప్పేదాన్ని కాదంటే మీ కోసం అట్లాగే చేస్తానని నసిగేదాన్ని. పాపం! గురువుగారు నా మనసు నొచ్చుకుందని గ్రహించి తల్లడిల్లిపోయేవాడు. ఇక ఎంతో తప్పనిసరి అయితేగానీ ఆ విషయం మీద పట్టుబట్టేవాడు కాదు. ఈ ప్రయోగం చక్కటి ఫలితాల నిచ్చింది కూడా!

నాకు అప్పుడప్పుడూ అనిపిస్తూ ... ఈ పాత్రాన్ని ... ఇటో మార్చు ... రాలకు ...

అన్వయించుకుంటే అసలు ప్రాబ్లమ్స్ ఉండవేమోనని అంటూ హితోపదేశం చేసి వెళ్ళిపోయేవ్!

నువ్వు వెళ్ళాక నాలో సంఘర్షణ మొదలయింది. ఈ విషయాల అమలు గురించి, 'ఎవరి సంగతో ఎందుకూ? నేనే పాటించి చూస్తాను' అంటూ ఆ రోజే నిర్ణయించేసు కున్నాను. పాటించి చూశాను. అద్భుతంగా ఫలితం వచ్చింది. ఎంత అద్భుతంగా అంటే, చెప్పాలంటే సిగ్గేస్తోందమ్మా! అయినా చెప్పేస్తాను. నాకిప్పుడు మూడో నెల అర్థం కాలేదా వొట్టి కోతివి నీవు!

ఇకపోతే నాకో గురుతరమైన బాధ్యత మిగిలిపోయింది. ఏమిటంటావా? అదీ... అదీ ... పాతికేళ్ళు దాటుతున్నా ఆడపడుచుకి పెళ్ళి చేయలేని ఇంటికోడల్ననే అపవాదు నాకెందుకూ? అందుకే నానా తంటాలు పడి ఓ అబ్బాయిని (చూసి?) కడకు ఒప్పించాను. వాడు నీకు నచ్చినవాడేలే! మా అన్నయ్య సంపత్... ఏయ్ నాకేం తెలియదనుకోకు. దశాబ్ద కాలంగా మీ మధ్య సాగుతున్న ప్లాటానిక్ లవ్ రిపోర్టు వేగులని ప్రయోగించి మరీ పట్టేశాను. అతి రహస్యం ఎవరితో అనకేం! పోతే నీ అల్లుడు బోసిగా నవ్వేనాటికి నువ్వు పెళ్ళి అయి నీళ్ళు కూడా పోసేసుకోవాలి. ఇది ఎవరితో అన్నా ఫర్లేదు.

ఇక ఉండి పోతాను!

బోలెడు పనులున్నాయి. అన్నింటికన్నా ముఖ్యంగా నాకో ఆడపడుచుంధిలే. పేరు వసంత! ఆమె పెళ్ళి మరో నెలా రెణ్ణెళ్ళలోనే ఉంది. పనుల హడావిడిలో పడి మర్చిపోతానేమో? నువ్వు తప్పక రామ్మా! ఆనక ఆహ్వానం అందలేదని పేచీలు పెట్టొద్దు! చాలా ముందుగా చెబుతున్నాను. అయినా నువ్వు రాకుంటే మా అన్నయ్య ఊరుకుంటాడా చెవులు పట్టి లాక్కురాడూ.

ఉంటాను. రాత్రికి మా సంపత్ బిజీ అయితే నేనే వచ్చేస్తాలే కలల్లోకి....!

ఇట్లు,

మీ వదిన కమ్ మీ మరదలు సౌజన్య

